| | | |
|---|---|---|
| Publication | : | The Hindu |
| Edition | : | Hyderabad |
| Date | : | 23rd September-2011 |
| Page No. | : | 5 |

Integral PR
*(Information Resource Centre)*

## Gati bags award

Gati Limited, a leader in express distribution and supply chain solutions, won the 'Best Logistics Provider of the Year-Road' award at the 5th Express, Logistics & Supply chain conclave held on Wednesday at Mumbai, said a press release issued by the Hyderabad-based company.

| | | |
|---|---|---|
| Publication | : | Andhra Prabha |
| Edition | : | Hyderabad |
| Date | : | 23rd September-2011 |
| Page No. | : | 7 |

Integral PR
*(Information Resource Centre)*

## 'గతి'కి ఉత్తమ లాజిస్టిక్స్ అవార్డు



**హైదరాబాద్,ఆంధ్రప్రభ ప్రతినిధి :** ఎక్స్‌ప్రెస్ డిస్ట్రిబ్యూషన్ అండ్ సప్లై చైన్ సొల్యూషన్స్‌లో పేరుగాంచిన గతి లిమిటెడ్‌కు బెస్ట్ లాజిస్టిక్స్ ప్రొవైడర్ ఆఫ్ ది ఇయర్ రోడ్డు అవార్డు గెలుచుకుంది. ఎకనమిక్స్ టైమ్స్, బిజినెస్ ఇండియా గ్రూపులు సంయుక్తంగా అధ్యయనం చేసి లాజిస్టిక్స్ సర్వీసులో ఉత్తమ పనితీరును కనబరుస్తున్న గతి లిమిటెడ్‌ను ఎంపిక చేశాయి. ఈ అవార్డుకు లాజిస్టిక్స్‌లో పేరుగాంచిన సేఫెక్స్‌ప్రెస్, బ్లూడార్ట్ ఎక్స్‌ప్రెస్, టిఎన్‌టి ఇండియా, టిసిఐ, ఫ్యూచర్ చైన్ సప్లై ఎక్స్‌ప్రెస్‌లు ఈ అవార్డుకు పోటీపడ్డాయి.

దేశవ్యాప్తంగా 4 వేల వాహనాలు, 150 రిఫ్రిజిరేటెడ్ ఫ్లీట్ వాహనాలు, 5 కంటైనర్ షిప్పింగ్ వెస్సెల్స్‌తో సరుకు రవాణాలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్నామని గతి సిఓఓ చిత్రా షిండే తెలిపారు. తమ సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు రావడంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఆసియా పసిఫిక్ దేశాలు, సార్క్ దేశాల్లో తమ సంస్థకు మంచి మార్కెట్ నెట్‌వర్క్ ఉందని చెప్పారు.

GATI
Ahead in reach

| Publication | : | Andhra Jyothy | | | |
|---|---|---|---|---|---|
| Edition | : | Hyderabad | | | |
| Date | : | 23rd September-2011 | | | |
| Page No. | : | 7 | | | |

Integral PR
*(Information Resource Centre)*

## గతికి బెస్ట్ లాజిస్టిక్ ప్రొవైడర్ అవార్డు

హైదరాబాద్ (బిజినెస్ బ్యూరో) : ఎక్స్‌ప్రెస్ డిస్ట్రిబ్యూషన్, సప్లయ్ చైన్ సొల్యూషన్స్ సంస్థ గతి లిమిటెడ్ ప్రతిష్ఠాత్మక బెస్ట్ లాజిస్టిక్స్ ప్రొవైడర్ ఆఫ్ ద ఇయర్ - రోడ్ అవార్డును దక్కించుకుంది. ఈ నెల 21 న ముంబైలో జరిగిన ఐదో ఎక్స్‌ప్రెస్ లాజిస్టిక్స్, సప్లయ్ చైన్ కాంక్లేవ్‌లో గతి సిఎఫ్ఒ చిత్రా షిండే ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు కోసం సేఫ్ ఎక్స్‌ప్రెస్, బ్లూడార్ట్ ఎక్స్‌ప్రెస్, టిఎన్‌టి ఇండియా, టిసిఐ ఎక్స్‌ప్రెస్, ఫ్యూచర్ సప్లయ్ చైన్‌లు పోటీపడ్డాయి.

| Publication | : | Surya | | | |
|---|---|---|---|---|---|
| Edition | : | Hyderabad | | | |
| Date | : | 23rd September-2011 | | | |
| Page No. | : | 7 | | | |

Integral PR
*(Information Resource Centre)*

## గతికి బెస్ట్ లాజిస్టిక్స్ ప్రొవైడర్ అవార్డు



హైదరాబాద్, మేజర్ న్యూస్: దేశ వ్యాప్తంగా ఎక్స్‌ప్రెస్ డిస్ట్రిబ్యూషన్ అండ్ సప్లై చెయిన్ సొల్యూషన్స్ సేవలను అందిస్తున్న గతి సంస్థకు బెస్ట్ లాజిస్టిక్స్ ప్రొవైడర్ ఆఫ్ ద ఇయర్-రోడ్ అవార్డు లభించింది. ఈ అవార్డును ముంబాయిలోని తాజ్ లాండ్స్ ఎండ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. గతితో పాటు సేఫ్ ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్, బ్లూ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్, టిఎన్‌టి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టిసిఐ ఎక్స్‌పిఎస్, ఫ్యూచర్ సప్లై చెయిన్ ఎక్స్‌ప్రెస్ సంస్థలు ఈ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోగా గతికి అవార్డు లభించిందని గతి లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ చిత్రా షిండే తెలిపారు.